

మత్స్యకారుల సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వైసిపి రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీని కలిసి వినతి పత్రం అందజేశారు. మత్స్యకార భరోసా రూ.20 వేలు, వెంకటనగరం గ్రామానికి మినీ జెట్టి, బోట్లు, ఇంజన్లు, వలలు 90 శాతం రాయితీతో ఇవ్వాలని, తీర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములు నిరుపేద మత్స్యకారులకు సాగు చేసుకొనుటకు అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపిల్లి శ్రీను, సూరాడ కోటి, శ్రీను, తాతారావు, గోపి, అర్జిల్లి చిట్టిబాబు, నూకరాజు, కాశీ రావు, ఎరిపిల్లి ఎల్లారీ, పెద్దకాపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం బొడ్డేపల్లి మరిడిమాంబ కాలనీలో కార్యదర్శి కామ్రేడ్ జి.గురు బాబు ఆధ్వర్యంలో సీపీఐ 100వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ బ్రిటీష్ వలసపాలనకు, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, భూ సంస్కరణలకు వ్యతిరేకంగా సీపీఐ విశేష పోరాటాలు చేసిందన్నారు. 1921, 1933 మధ్య చాలా మంది కమ్యూనిస్ట్ నాయకులను అరెస్టు చేసి జైలులో ఉంచారని, అణచివేత ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ తన కార్యకలాపాలను రహస్యంగా కొనసాగించిందన్నారు. 1946-1951 మధ్య, భూస్వామ్యులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధాన్ని నిర్వహించిందన్నారు. సీపీఐ 1950ల నుండి 1960ల మధ్య భారతదేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అప్పటి నుండి ఇప్పటివరకు ప్రజల పక్షాన నిలబడి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. 1925 డిసెంబర్ 26 ఆవిర్భవించి నేటికి వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ 100వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 31వ తేదీ వరకు పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.సి.హెచ్ క్రాంతి, జిల్లా సమితి సభ్యులు శివలంక కొండలరావు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, టౌన్ సమితి సభ్యులు పావాడ సత్యనారాయణ, రామయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూటమి హయాంలో మరింత అభివృద్ధి: స్పీకర్ అయ్యన్న

విశాలాంధ్ర - మాకవరపాలెం: రోడ్డు నిర్మాణ పనులకు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు శంకుస్థాపన చేశారు. గిడుతూరు నుంచి కోటవురట్ల మండలం సుంకపూర్ గ్రామానికి రోడ్డు వేసేందుకు రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు చేపట్టేందుకు స్పీకర్ గిడుతూరులో మంగళవారం శంకుస్థాపన చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గ్రామంలో తొలిసారిగా ప్రవేశించడంతో మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు 1.80 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడటం ద్వారా మరింత అభివృద్ధి సాధించనున్నట్లు తెలిపారు. గిడుతూరు శ్మశాన వాటికకు 10 లక్షలు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, నియోజకవర్గం ఇన్‌చార్జ్ సూర్యచంద్ర, టీడీపీ రాష్ట్ర నాయకుడు కాశీ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు, గిడుతూరు మాజీ సర్పంచ్ చినబాబు, గిడుతూరు మండల టిడిపి కార్యనిర్వహణాధికారి బుచ్చి రాంప్రసాద్, భీమ బోయిన పాలెం సర్పంచ్ నందకిషోర్, జడ్ గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, జంగాలపల్లి మాజీ సర్పంచ్ సింగంపల్లి రమణ, మాజీ టిడిపి మండల మహిళ రమణమ్మ, పైడిపాల టిడిపి నాయకులు సిద్దబత్తుల శ్రీను, మండల ఐటిడిపి అధ్యక్షుడు పైల విక్రమ్ కుమార్, తూటిపాల టిడిపి నాయకులు రమణబాబు, కొండల అగ్రహారం ఎంపీటీసీ శంకర్రావు, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము, టీడీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సమస్యలు పరిష్కారానికి నోచుకోని సమావేశాలెందుకు...!

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండలంలో గ్రామాలలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. నేడు జరగనున్న మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఒక గ్రామానికి సర్పంచ్, వార్డ్ మెంబర్‌లు, ఎంపిటిసి, కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది ఉన్న గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. గ్రామాలలో పారిశుద్ధ్య లోపం, మురికి నీటితో నిండిన గుంటలు, గుంతలు పడిన రహదారులు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్లు పైకి వస్తున్న మురుగునీరు, దోమలు వంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించకుండానే విధులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో డ్రైనేజీ కాలువలు లేక ప్రధాన రహదారి గుండా మురికి నీరు ప్రవహిస్తున్నదని, గుంతలు పడిన రహదారులతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామ ప్రజలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

విశాలాంధ్ర - యస్.రాయవరం: టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల కార్యకర్తకు ఎంతో భరోసా కల్పిస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రం ఎస్.రాయవరం ఒకటో వార్డ్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తల కోసం అనేక సంక్షేమ నిధి ఏర్పాటు చేశారని, అంతేకాకుండా సభ్యత్వం కార్డు ద్వారా ప్రమాద బీమా కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు భీమరశెట్టి సత్యనారాయణ, అంకాబత్తుల రమణ, అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ మద్దాల శ్రీనివాసరావు, గూడుపు నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఘనంగా వాజపేయ్ శత జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో బుధవారం స్థానిక బిజెపి కార్యాలయం వద్ద భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వెలసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ నీతిజ్ఞుడు అయినటువంటి మాజీ ప్రధాని వాజపేయి భారత రాజకీయాల్లో కాషాయ జెండాను రెపరెపలాడించిన రాజకీయ దురందరుడు అయిన టువంటి ప్రముఖ ప్రజ్ఞాశాలి వాజపేయి జయంతి వేడుకలు చేయడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కిషాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, దాడిశెట్టి ఈశ్వరరావు, కొలనాటి అప్పారావు, గట్టెం నానాజీ, నున్న నూకేష్, కిల్లాడ రాజు, రాము బంగారు శివ, అప్పారావు, ఈగల తాతీలు, తదితరులు పాల్గొన్నారు.

గోవాడ సుగర్స్‌లో క్రషింగ్ శుభారంభం

- 1,50,000 టన్నులు చెరకు గానుగాట లక్ష్యం

విశాలాంధ్ర - చోడవరం: ది. చోడవరం సహకార చక్కర కర్మాగారం (గోవాడ)లో 2024-25 క్రషింగ్ సీజన్‌కు గాను బుధవారం చెరకు గానుగాటను ఎం.డి. వి. ఎస్.నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.డి. వి.ఎస్.నాయుడు మాట్లాడుతూ గత సంవత్సరం 14,447 రైతుల దగ్గర అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని, ఈ యేడాది 13,000 మంది సభ్య రైతులు దగ్గర చెరకు చెరుకు సరఫరా అగ్రిమెంట్ తీసుకున్నట్లు తెలియజేశారు. ఈ యేడాది చెరకు మద్దతు ధర టన్నుకు రూ.3,151లుగా నిర్ణయించామన్నారు. గత ఏడాది చెరుకు సరఫరా చేసిన సభ్య రైతులకు 6 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఫ్యాక్టరీకి రావాల్సిన ఆదాయం సుమారు రూ.9 కోట్ల వరకు ఉందని అన్నారు. అలాగే తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల ఫ్యాక్టరీ ప్రాంతాల నుంచి చెరుకు వస్తుందని తెలియజేశారు. ఈ సంవత్సరం వరి పంట రైతులకు తెగుళ్ళ, ప్రకృతి వైపరీత్యాలతో పలు ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో రైతాంగం చెరకు వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ ఏడాది చెరకు క్రషింగ్ లక్ష్యం లక్ష టన్నులు కాగా, ప్రతి ఏడాది 50,000 టన్నులు చొప్పున క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచుకుంటూ వెళతామని తెలియజేశారు. కార్మికులకు, కర్షకులకు బకాయిలు త్వరలోనే చెల్లిస్తామన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది క్రషింగ్ విజయవంతంగా నిర్వహించేందుకు కార్మికులు, కర్షకులు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిడిఓ కె.రామం, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఫీల్డ్ ఇన్స్పెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వ్యాపార సంస్థలు బంద్

మర్చంట్ అసోసియేషన్

విశాలాంధ్ర - అనకాపల్లి: నేటి నుంచి వ్యాపార సంస్థలు బంద్ చేస్తున్నట్లు అనకాపల్లి రైస్ మర్చంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్స్ అసోసియేషన్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ముఠావర్కర్స్ కూలి రేట్లు పెంచమని ఇచ్చిన దానిపై మూడు దఫాలుగా చర్చలు జరిపినప్పటికీ వారు అంగీకరించుకోవడంతో ప్రస్తుత వ్యాపార సంస్థ ఇస్తున్న కూలిరేట్లకు అదనంగా 50% రేట్లు పెంచితేనే పనిచేస్తామని లేని ఎడల ఈనెల 26 సమ్మెచేస్తామని వారు నోటీస్ ఇచ్చారు. ప్రస్తుతం వ్యాపారస్తులు ఇస్తున్న 50 కేజీలు ప్రస్తుతానికి 9.64 పైసలు, 26 కేజీల 8.06 పైసలు, ఆయిల్ డబ్బా కు 5.18 పైసలు ఇస్తున్నామని, ప్రస్తుత రేట్లు ఇతర ప్రాంతాల కంటే అనకాపల్లి అధికంగా ఉన్నాయి. అదీకాక అదనంగా 50 % రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంత మొత్తంలో కూలి రేట్లు పెంచితే వ్యాపార వర్గం మీద ప్రభావం ఎక్కువ ఉండి వ్యాపారం ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతుంది. కావున అనగా ఈనెల 26 నుండి వ్యాపార సంస్థలు బందు చేయాలని అసోసియేషన్ సభ్యులు తీర్మానం చేశారని వారు తెలియజేశారు.

అరట్లకోట ఏ.ఎం.బి. చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని అరట్లకోట ఏ.ఎం.బి. చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు సంఘ కాపరి గెద్దం జయనాథ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చి క్వైర్ టీమ్ క్రిస్టమస్ గీతాలు ఆలపించారు. సంఘ విశ్వాసులు పెద్ద సంఖ్యలో విచ్చేసి యేసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సండే స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. యూత్ సభ్యులు ఆలయం వద్ద బాణా సంచా కాల్చి సందడి చేశారు. అనంతరం సంఘ కాపరి జయనాథ్ కుమార్, సంఘ పెద్దలు క్రిస్టమస్ కేక్ కట్ చేసి సంఘ సభ్యులు అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జన్మదినం యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యతలను బోధించారు. ఈ వేడుకల్లో మలకా విద్యాసాగర్, రాయి కిషోర్ బాబు, దేగల ప్రసన్నకుమారి, జాజి, సుధ, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

27న కరెంటు చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట

- పోస్టర్ ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర - మునగపాక: ఈ నెల 27వ తేదీన వైసీపీ పోరుబాట నిర్వహిస్తున్నట్లు వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. బుధవారం మునగపాకలో బొడ్డేడ ప్రసాద్ కార్యాలయం వద్ద వైసీపీ పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీల బాదుడుపై వైస్సార్సీపీ పోరుబాట పేరుతో ఈ నెల 27న నిర్వహిస్తున్నామని, పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, అరబుపాలెం గ్రామ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, మూలపేట గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగఅప్పలనాయుడు, వైసీపీ నాయకులు నరాలశెట్టి సూర్య నారాయణ, వైసీపీ సీనియర్ నాయకులు ఆడారి కాశీబాబు, శరగడం జగన్నాధరావు, మాజీ పిఎసిఎస్ కూనపల్లి రామ్మోహనరావు, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, తిమ్మరాజుపేట గ్రామ వైస్ సర్పంచ్ కాండ్రేగుల జగన్, మాజీ ఎంపీటీసీ రాజాన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

28న వరాహ లక్ష్మి నరసింహస్వామి సన్నిధిలో అన్నసమారాధన

విశాలాంధ్ర - మునగపాక: మండలంలోని నాగులాపల్లి గ్రామంలో ఈ నెల 28న వరాహ లక్ష్మి నరసింహస్వామి సన్నిధిలో అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు పొలమరశెట్టి వారి సేవా గరిడి బృందం ప్రతినిధులు తెలిపారు. గ్రామంలో వరాహలక్ష్మి నరసింహస్వామి దేవస్థానానికి చెందిన తాడుపెద్దు ఈ నెల 17వ తేదీన కాలం చేసింది. తాడుపెద్దుకు శ్రద్ధాంజలిగా స్వామికి మడపలు, పూజ, అన్నసంతర్ప, పొలమరశెట్టి సేవా బృందం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యల్లపు వెంకటభాస్కరరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మళ్ల ఉమామహేశ్వరరావు, పెతకంశెట్టి రాజునాయుడు, మళ్ల కాశేశ్వరరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య, నీటి సంఘం చైర్మన్ దొడ్డి వీరవెంకటరావు, భీశెట్టి కోటేశ్వరరావు, కె.సరోజిని, భీమరశెట్టి భాస్కరరావు, శరగడం సత్యనారాయణ, పి.ఆదిమూర్తి, రాపేటి శ్రీను, రమేష్, సేవ గరిడి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిబిఎం చర్చి క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని వాడ వాడలా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్ దరి ఉన్న సిబిఎం చర్చి పాస్టర్ ఎస్.జోషియా కెనడీ, వి.చర్చిల్, జి జోషవ్ రాజు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యావత్ ప్రపంచమంతా ఓ పవిత్ర పండగగా జరుపుకుంటున్న రోజు అని, యేసుక్రీస్తు యావత్ ప్రపంచానికే దైవంగా పూజిస్తున్నారని, ఆ యేసుక్రీస్తు దేశ, రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ రాష్ట్రం, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్‌ను కట్ చేసారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకట రమణ, మామిడి శంకరరావు,కర్రి కనకరాజు, బంతికోళ్ల పద్మ, గొర్లి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే సబ్బవరం గ్రేస్ ఆఫ్ గాడ్ సంఘంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సత్యానందం, బ్రదర్ స్టీవెన్, సిస్టర్ సత్య క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రేస్ ఆఫ్ గాడ్ సంఘ కాపరి రెవ. పి విజయ్ కుమార్ క్రిస్మస్ దైవ సందేశం అందించారు. తదనంతరం పేదవారికి వస్త్రాలు అందజేశారు. అలాగే అమృతపురం గ్రామంలో రేమా బ్లెస్సింగ్ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు రేమా బ్లెస్సింగ్ చర్చ్‌లో పాస్టర్ వి.కృపారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రెవ కుమారి క్రీస్తు జన్మదినం గురించి వాక్యోపదేశం చేస్తూ సర్వ మానవాళి పాప పరిహారం కోసం యేసుక్రీస్తు జన్మించిన విధానం, యేసుక్రీస్తు చేసిన బోధనలు గురించి వివరిస్తూ అందరి పట్ల కృతజ్ఞత, సోదర భావం కలిగి ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని క్రిస్మస్ సందేశం వినిపించారు. ఈ కార్యక్రమంలో డా. బి. ఆర్.అంబేద్కర్ జాతీయ సేవా రత్న గొటివాడ స్వామాట్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో నవీన్, పెద్ది రాజు, రవి, రూప్ కుమార్, కనకరాజు, లావణ్య, మేరీ, శారా, సమర్పణమ్మ, ఎస్తేర్, జ్యోతి, సుకన్య, దేని రాజ్, కుశాంత్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- కోటవురట్ల: మండలంలో ఉన్న వివిధ ప్రార్థన మందిరాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులంతా ప్రార్థన మందిరాలకు వెళ్లి ఏసుక్రీస్తు ప్రభువుని ఆరాధించారు. ఏసుక్రీస్తు ఈ లోకానికి బోధించిన మంచిని దైవజనులు వివరించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఒకరి ఎడల ఒకరు ప్రేమ, కరుణ, ఆప్యాయత, అనురాగంతో ఉండటమే క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశమని దైవజనులు వివరించారు. కైలాసపట్నం లో గల కల్వరి బాప్టిస్ట్ ప్రార్థన మందిరంలో సంఘ కాపరి రెవ ఎం.ఆశీర్వాదం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి, మందిరాన్ని విద్యుత్తు లైట్లతో సుందరంగా అలంకరించారు. మందిరంలో పిల్లలు వేసిన దేవదూతల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. క్రీస్తు కృపాలయ బాప్టిస్ట్ చర్చ్, బెతస్థ మందిరం, పలు క్రీస్తు సంఘాల్లో క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు సంఘ కాపరులు, క్రైస్తవ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీక క్రిస్మస్

రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ

విశాలంధ్ర - అచ్యుతాపురం: ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ అని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలో కొండకర్ల గ్రామంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు గుడివాడ జయకుమార్ ఆధ్వర్యంలో ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రగడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రగడ మాట్లాడుతూ ప్రేమ, త్యాగానికి ప్రతీక అయిన ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమైనవి అన్నారు. ప్రేమ, శాంతి, దయ గుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ గుణాన్ని కలిగి ఉండాలన్నారు. పేద ప్రజల పట్ల దయ, ధర్మాన్ని నమ్మిన వారికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేవడి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు కంఠంరెడ్డి శ్యామలరాజు, కారుకుండి రమేష్, దాసరి నర్సింగరావు, బొద్దపు సుధాకర్, కోసూరి భాను, కుంచా రమణ, పాశిల అప్పలరాజు, మొల్లి కృష్ణ, సిరసపల్లి నాగేష్, కట్టుమూరి రమణ, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకట్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట: ఏవైఎఫ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు, ఏబీఎన్ (ఆంధ్రజ్యోతి) టీవీ ఛానల్ రిపోర్టర్ ఆళ్ల వెంకట అప్పారావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు సందర్భంగా ఏవైఎఫ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే వెంకట అప్పారావు అభి మానులు తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితులు, అభిమానులు వచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నా జన్మదిన వేడుకలు సందర్భంగా ఏవైఎఫ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయ డం చాలా ఆనందంగా ఉందన్నారు. వీరందరికీ నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏవైఎఫ్ ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈనెల 28వ తేదీన పాయకరావుపేటలో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు పొందాలని తెలుగుదేశం పార్టీ పట్టణ జాయింట్ సెక్రెటరీ ముంజులూరి దుర్గాప్రసాద్ కోరారు. ఈ మేరకు జాబ్ మేళాకు సంబంధించి గోడ పత్రికలో ఉన్న క్యూఆర్ కోడ్ ను జిరాక్సులు తీయించి వీధుల్లో గోడలకు అంటించారు. కొంతమంది నిరుద్యోగ యువకులకు వాట్సాప్ ద్వారా పంపి జాబ్ మేళాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామాల్లో తిరిగిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నియోజవర్గంలో ఎక్కువ మంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని గుర్తించారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 50 కంపెనీలను తీసుకొచ్చి సుమారు 2 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టారని ముంజులూరి దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సలికే పండు, తుమ్మి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్. రాయవరం, దార్లపూడి, పెదగుమ్ములూరు, పెనుగొల్లు తిమ్మాపురం తదితర గ్రామాల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ప్రార్థన మందిరాలు వద్ద సామూహికంగా భోజనాలు చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

వాలీబాల్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: క్రిస్మస్ సందర్భంగా మండలంలోని ఎస్.నర్సాపురం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. బొడ్డపాటి నాగేశ్వరరావు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో నామవరం టీం ప్రథమ బహుమతి సాధించారు. వీరికి శ్రీరాంపురం గ్రామానికి చెందిన టిడిపి నియోజకవర్గ యువత అధ్యక్షులు చించలకు ప్రదీప్ ప్రథమ బహుమతిగా రూ.8 వేలు బహుకరించారు. ద్వితీయ బహుమతి ఈదటం టీం గెలుచుకోగా ఎస్.నర్సాపురం గ్రామానికి చెందిన పల్లెల వెంకట్ రూ.5 వేలు బహుకరించారు. తృతీయ బహుమతి శ్రీరాంపురం టీం గెలుపొందగా ఎస్.నర్సాపురం గ్రామానికి చెందిన గోగాడ నాని రూ.3 వేలు బహుకరించారు. ఈ టోర్నమెంట్‌కు శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, గంగిరెడ్డి నాని, బత్తిన చంద్రరావు, బొడ్డపాటి వీరస్వామి, బత్తిన గోవింద్, కూండ్రపు నాగేశ్వరరావు, కొండ రమణ తదితరులు సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

మాజీ ప్రధాని వాజపేయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగులలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలు మాడుగుల అవంతి కళాక్షేత్రంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను గురించి పలువురు మాట్లాడారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఛాయరాం, మండల వాసు, పుట్టా నానాజీ, కోడా వెంకటేశ్వరరావు, మండల సతీష్, లెక్కల కాశిబాబు, తాడి గణేష్. జనసేన పార్టీ రొబ్బా మహేష్, కొర్ని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-సబ్బవరం: భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ బి. చిన్నకృష్ణ అన్నారు. మండలంలోని వెదుళ్ళనరవ రెవెన్యూ గ్రామంలో మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సు లో భూ సమస్యల పై 7 అర్జీలు అందినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు,భూ రీసర్వే డి.టి గణపతిరావు ,మండల సర్వేయర్ ఎల్. అప్పారావు, వెలుగు సర్వేయర్ రాంబాబు,వీఆర్వో ఎం. గోవిందరావు, విలేజ్ సర్వేర్లు ,పలువురు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారని, జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్ళు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ ప్రపంచంలోని క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నడని, మనము వెన్నవంటి మనసు, తేనె వంటి పలుకు, వెన్నెల వంటి చూపు జీసస్ నుండి నేర్చుకోవాలని, అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు , చిన్నారులకు నా ఆశీస్సులు అని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి తెలియజేశారు. వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని ఆగస్టస్ సీజర్ పాలించే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు.. అంతే కాదు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలని, అతడు దేవుని కుమారుడు'అని తెలియజేసింది. ఏసు అంటే రక్షకుడు అని అర్థం అని నార్త్ అంధ్రా జోనల్ ఇన్చార్జ్ యన్. వెంకటేష్ అన్నారు. ఆకాశం నుంచి ఒక దేవదూత దిగి వచ్చి ఈ రోజు బెత్లహేమ్లొని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు, ఆయనే మీ అందరికీ ప్రభువు... మరియు మన జీవితాలలో జరిగే అన్నిటి నుండి మంచిని తీసుకుని రావడానికి దేవుడు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాడని సీ.జీ.యం జీ.ఆర్. వసంత అన్నారు. ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో అమ్మ పొత్తిళ్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని, అతడే లోకరక్షకుడు' అని చెప్పాడు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది అని పాఠశాల ప్రిన్సిపాల్ జి. విజయ్ అన్నారు. కార్యక్రమములో డీన్ సుధలతా ఏ. జీ. ఎం జి. వి. ఎస్. మూర్తి, ఉపాధ్యాయినీలు మరియు చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు ధరించిన శాంతా క్లాజ్, మేరీ, జోసెఫ్ వేషధారణలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.

నేడు పెదయాతపాలెంలో శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర-సబ్బవరం:మండలంలోని ఆరిపాక పంచాయతీ శివారు పెదయతపాలెం గ్రామంలో ఈనెల 26న అన్నమాచార్య వాగ్దేవి వరదాయిని 180వ ఇంటింటా గోవిందుడు శ్రీ అలమేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం శరగడం కోటేశ్వరావు హైమా దంపతులు, శరగడం సురేష్ లక్ష్మీ దంపతులు ,శరగడం వేణు నందిని దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు బుధవారం మల్లా బాలాజీ తెలిపారు.ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం 4 గంటల కు గరుడ వాహన ఊరేగింపు, సాయంత్రం 5 గంటల నుండి అన్నమాచార్య సంకీర్తనలు కోలాటం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే సాయంత్రం 6 గంటల నుండి కల్యాణంలో పాల్గొంటున్న దంపతులు ఈ కళ్యాణంలో సుమారుగా 121 దంపతులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం 2022 నుండి మొదటి సంవత్సరం జరిగింది. అలాగే 2023 రెండో సంవత్సరం జరిగింది. అలాగే మూడవ సారి 2024 జరగబోతున్న ఈ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగుతుంది. ఆర్థికంగా వైజాగ్లో స్థిరపడిన సొంత ఊరు అయినా పెదయత పాలెం గ్రామంలో ఈ కళ్యాణం జరగడం అదృష్టం భావిస్తున్న వాగ్దేవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత శరగడం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ అమృత హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర -నబ్బవరం: మండల కేంద్రం లోని చోడవరం రోడ్ లో డాక్టర్ షణ్ముఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అమృత హాస్పిటలను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ,ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి లు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బవరం మండల ప్రజలకు 24 గంటలు వైద్య ఆరోగ్య సేవలు అందించి ,అమృత హాస్పిటల్ అందరికీ అందుబాటులో మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోటాన రాము, మాజీ ఎంపీపీ గండి దేముడు, గండి ముత్యాల నాయుడు, భరణికాణ సాయినాథరావు (బాబురావు), రొంగలి దేముడిబాబు, బర్ల రమణ, కోరాడ శ్రీనివాసరావు,జనసేన నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, మామిడి శంకర్రావు, కర్రీ కనకరాజు, జనసేన వీర మహిళ బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమార్, సబ్బవరపు రమణ, కొండబాబు, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

బకాయిలు చెల్లించకుండా క్రషింగ్ ఎలా జరుపుతారు ... ?

చోడవరం జనసేన ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు ఫైర్

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం సహకార చక్కెర కర్మాగారం లో కార్మికులు కర్షకులకు బకాయిలు చెల్లించకుండా క్రషింగ్ ఎలా ప్రారంభిస్తారని చోడవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జి పి. వి. ఎస్.ఎన్. రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోవాడ సుగర్స్ ఎం.డీ. తో బుధవారం జనసేన నాయకులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేన అని పి.వి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ చెరుకు రైతుల గూర్చి చక్కెర కర్మాగారం యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి చెందారు. చెరుకు రైతుల ప్రయోజనాలకు సంబంధించి యాజమాన్యం తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. చెరుకు రైతులకు గత క్రషింగ్ సీజన్ నుంచి పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించకపోవడం పట్ల యాజమాన్యం తీరుపై రాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ చెల్లింపులను పూర్తి చెయ్యకుండా ప్రస్తుత క్రషింగ్ సీజన్ ప్రారంభించడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. మేనేజ్మెంట్పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని , ఈ అభియోగాలను మేనేజ్మెంట్ ఎందుకు ఖండించలేదని అయన ప్రశ్నించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవడంలో యాజమాన్యం ఎందుకు విఫలమైందన్నారు. చక్కెర రైతుల ప్రయోజనాలకోసం కూటమి ప్రభుత్వం నుండి ఆర్థిక ప్రయోజనాలు కూడగట్టేందుకు చోడవరం జనసేన పార్టీ చురుకుగా పని చేస్తోంది అని, యాజమాన్యం స్పందించకపోవడంవల్ల ఈ ప్రయత్నాలకు ఆటంకం ఏర్పడుతుంది అన్నారు చోడవరం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి విచారణ చేపట్టకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం దుర్మార్గమని, రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు అవసరమైన నివేదికలను కూటమి ప్రభుత్వానికి ఎందుకు సమర్పించడం లేదని ప్రశ్నించారు. మేనేజ్మెంట్ అవినీతి మరియు నిర్లక్ష్యం కారణంగా చెరుకు రైతులు నష్టపోతున్నారు అని, ఇది కూటమి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా ఉందని అన్నారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని 25,000 మంది చెరకు రైతుల ప్రయోజనాల కోసం ఈ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. రైతుల ప్రయోజనాలు కంటే తమకు రాజకీయ

ఆకాంక్షలు ,పదవులు ముఖ్యం కాదని, రైతుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని వారిని ఆదుకోవాలని జనసేన పార్టీ కోరుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అల్లం రామ అప్పారావు, గూనూరు సూర్యనారాయణ, కర్రి రమేష్, మంగా శ్రీను, గూనూరు మూలు నాయుడు, పీలా మహేష్ , దాడి వెంకట అప్పారావు, చప్పగడ్డ శ్రీను, జుత్తడ ప్రసాద్,టి సాయి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-మాకవరపాలెం : సమగ్ర రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల ఎగ్జిక్యూటివ్ త్రిమూర్తులు ఆధ్వర్యంలో మాకవరపాలెం గ్రామంలో సుమారు100 మహిళలు కు,పిల్లలకు నిత్యావసర సరుకులు ను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నిత్యావసర సరుకులు మార్కెట్ లో 1400రూపాయలు విలువ ఉంటుందని, అయితే వాటిని 1000రూపాయలు కు అందచేస్తున్నామని, వెయ్యి రూపాయలు కూడా వారానికి 250రూపాయలు చొప్పు న నాలుగు వారాలు లో కట్టవలిసి ఉంటుంది అని తెలిపారు. మహిళలు కు,చిన్నారులు కు పోషకాహారం తక్కువ ధరలు అందించే ఉద్దేశ్యం తో ఈ సంస్థ పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలం రాము ఐటీడీపీ మండల అధ్యక్షుడు పైల విక్రమ్ కుమార్ జనసేన నాయకుడు రుత్తల శ్రీను, మహిళలు, చిన్నారులు తదితరులు పోల్గొన్నారు.

దేశప్రగతికి నిరంతరం తపించిన వ్యక్తి భారతరత్న అటల్ బీహారీ వాజ్ పేయి

విశాలాంధ్ర-మునగపాక: మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బీహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా మండలంలోని నాగులవల్లి గ్రామంలో మళ్ల కాళేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల అధ్యక్షులు యల్లపు రాజేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట 1968 నుండి 1973 వరకు జన సంఘ పార్టీకి అధ్యక్షుడిగా వున్నారని తర్వాత 1980 నుంచి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేశారని అన్నారు.ఈయన 1996లో తొలిసారిగా ప్రధానమంత్రిగా పదవి యోగం లభించిన 13 రోజులకే పరిమితమైన కూడా 1996లో మరల 13 మాసాలు ప్రధానమంత్రిగా తిరిగి 1999 నుంచి 2004 వరకు ప్రధాన మంత్రి పదవిలో ఉన్నారు.కాళేశ్వరరావు మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్పేయికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని ఆయన అనారోగ్య కారణాలవల్ల రాజకీయాలకు దూరముగా ఉన్న ఆయన సేవలకు గాను భారత దేశ ప్రభుత్వం మార్చి 12 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్,మళ్ల ఉమా,ఆడారి నాయుడు గ్రామ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చార్జీల పెంపుపై వై.ఎస్.ఆర్.సి.పి.పోరుబాట...

విశాలాంధ్ర-చోడవరం : విద్యుత్ చార్జీల పెంపు పై వై.ఎస్.ఆర్.సి.పి పోరుబాట, కూటమి సర్కార్ పై నిరసన స్వరం పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ బుధవారం వైసీపీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ మాజీ సి.ఎం., వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు డిసెంబర్ 27 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్దకు ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి మరియు కరెంట్ చార్జీలు తగ్గించ వలసింది గా ఎలక్ట్రికల్ అధికారులకు కలిసి వినతిపత్రం అందజెయవలసిందిగా కోరారు. వైసిపి ఎం.పీ.పీ.లు, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లకు, ఎంపీటీసీలకు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అందరూ కలిసి కట్టుగా వెళ్లి విద్యుత్ పెంపుదలపై పోరుబాటను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

225 మంది యాచకులాలు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-అనకాపల్లి : నిరంతర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి , విశాఖపట్నం పరిసరప్రాంతాలలో నిరాశ్రయులకు యాచకులాలు 225 దుప్పట్లు పంపిణి చేశారు. నిరంతర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్టుగానే ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ వేడుకల సందర్భంగా జిల్లాలో అనకాపల్లి టౌన్, చోడవరం, పెందుర్తి, ఎలమంచిలి, గాజువాక, విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో రోడ్ పక్కన చలిలో ఉంటున్న యాచకులకు నిరాశ్రయులకు 225 దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేబాక మధు బాబు విచ్చేసి కార్యక్రమం మొదలుపెట్టారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు నల్లాల శ్రీనివాసరావు పాల్గొని యువతకు సూచనలు సలహాలు ఇచ్చారు .ఈ కార్యక్రమానికి కొమ్మోజు గణేష్, నారాయణ రావు, కలగా నూకేష్ త్రినాథ్, ఉదయ్, మణికంత, నాగ శ్రీను, దేవా ఫౌండేషన్ జె తరుణ్, గొర్లి గణేష్ తదితరులు హాజరై ఈ కార్యక్రమానికి అనేక ప్రాంతాలకు వర్షంలో కూడా చుట్టూ తిరుగుతూ రోడ్ సైడ్ నిరాశ్రయులకు యాచకులకు వారికి దుప్పట్లు అందించారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ కి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని గొటివాడ దరి ఉన్న ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో సబ్బవరం శ్రీ దుర్గమాంబ ఫొటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోనీ వర్క్ షాప్ నటరాజ్ కిషోర్ సహకారంతో బుధవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సోనీ కెమెరా స్పెషలిస్ట్ సతీష్ శెట్టి ,షారుక్ మొహద్ పాల్గొని ఫోటోగ్రఫీలో వివిధ అంశాల గురించి మరియు సాంకేతిక పరమైన స్కిల్స్ ను వివరించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా ఫోటోగ్రఫీ అధ్యక్షులు మధు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ కి ఇంత విలువైన శిక్షణా కార్యక్రమం నిర్వహించిన సబ్బవరం ఫోటోగ్రాఫ్ అసోసియేషన్ ను అభినందించారు. అలాగే సోనీ కంపెనీ నుంచి వచ్చిన సతీష్, సాయి ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీ దుర్గమాంబ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారందరినీ ఘనంగా సన్మానించి, మేమంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఫోటోగ్రఫీ ప్రెసిడెంట్ మధు ,అనకాపల్లి ఫోటోగ్రఫీ ప్రెసిడెంట్ రమేష్, సబ్బవరం శ్రీ దుర్గమాంబ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్.రాజేష్ ,సెక్రటరీ బి.శివ ,జాయింట్ సెక్రెటరీ జి. మధు, ట్రెజరీ ఎస్. శివ ,గౌరవ అధ్యక్షులు ఎస్. నాగేంద్ర, పి. కిషోర్, ఎస్. వి. ఎస్. శ్రీనివాసరావు, ఎం. అప్పలనాయుడు, ఎం. రాము ,ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.